# ముష్టివాడూ మూలపురుషులూ



అవసరాల రామకృష్ణారావు

జానకీపతిగారు నాకు కబురంపించారు.

ఆయనంటే ఎంతోయిది నాకు.

అందుకని వెంటనే వెళ్ళి ఆయన్ని కలుసుకుందామని బయల్దేరేను.

తెలుగు సాహిత్యంతో బాగా పరిచయం ఉన్న వ్యక్తి ఆయన.

దానితో నా కెంత పరిచయముందో వాలో నేను ఆలోచించుకున్నాను.

నాకు తెలుగు చదవడమూ, రాయడమూ వచ్చు.

ఇవి రెండూ వచ్చింతర్వాత కథలు రాయకుండా పత్రికలకు పంపకుండా ఎలా ఊరుకోడమో మాత్రం తెలీలేదు నాకు.

చదవగా చదవగా వాడే పాసౌతాడు అన్నట్లు పంపగా పంపగా వాళ్ళే వేసుకుంటారు — వేసుకోక ఏ చెరువునీరు తాగుతారు — అన్న ధీమాతో ఆఖరికి వాళ్ళని ఓడించేశాను.

కథలు అచ్చు వడమే కాదు, పేరూ వచ్చింది నాకు.

పేరు ఒకటేకాదు, డబ్బూ కొట్టుకొచ్చింది ధాంతో.

డబ్బు చేతికి వచ్చేక తక్కినవన్నీ త్రాకెట్టులో ఉంచి ఎక్కువ డబ్బు ఎలా సంపాదించడమా అనే చింత కలగడం సహజం కదా...

ఏ ఆర్నెల్లకో ఒక కథ పడుతుంది.

ఏ పదో పాతికో ముడుతుంది.

ఇంతేనా!

పత్రికలు పెట్టినవాళ్ళు పత్రికలు అమ్ముకుంటారు. కథలు రాసేవాళ్ళు కథలు అమ్ముకుంటారు. ఎవరి వ్యాపారం వారు అభివృద్ధి చేసుకోడంలో ఎక్కడ తప్పుందో ఎంత ఆలోచించినా బోధపడ ఎన్నాళ్ళూ ఋూ పదో పాతికతోనే తృప్తి పడవలసిందేనా?

'రావోయ్ కూర్చో' అన్నారు జానకీపతిగారు.

పేరున్న పెద్ద పెద్ద రచయితలందరూ తన శిష్యులు అని చెప్పుకుని గర్వపడుతూ ఉంటారు ఆయన. నా కథల్లో లోపాల్ని అప్పుడప్పుడు ఎత్తిచూపుతూ ఉంటారు. ఆయన విమర్శలు నాకు నచ్చవు.

ఆయన పెద్దరికం నన్ను మాట్లాడనియ్యదు.

అందుకనే ఆయన దగ్గరున్నంతసేపూ యించుమించు నోరు విప్పను.

అదిగాక ఆయన హోదాకూడా అటువంటిది మరి.

రిటైర్డు గవర్నమెంటు ఉద్యోగి ఆయన.

ఏ పనీ చెయ్యకుండా యిక బతికున్నన్నాళ్ళూ అయిదువందల కరుకులు ప్రతి నెలా కళ్ళజూసే అదృష్టవంతుడాయన.

ఇద్దరే కొడుకులు ఆయనకి.

కొడుకులా? మేరు పర్వతాలు వాళ్ళు.

వెయ్యేసి తక్కువకాకుండా నెలజీతాలందుకునే లక్ష్మీపుత్రులు వాళ్ళు.

సాధారణంగా వాళ్ళెవరూ తండ్రిదగ్గర ఉండరు.

సొంత యిల్లంతా వాటాలకింద చేసి అద్దెలకి యిచ్చుకుని, అన్ని సదుపాయాలతోనూ ఉన్న రెండుగదులభాగం తనకింద ఉంచుకున్నారు జానకీపతిగారు. ఇంట్లో ఎప్పుడూ ఒక నౌకరూ, ఒక వంటవాడూ. చెప్పడం మరచిపోయాను.

ఇంటిముందు అనేకరకాల మొక్కలుగల పెద్ద ఖాళీ జాగా — చాలా జాగ్రత్తగా పోషిస్తూ ఆయన తనకిందే ఉంచుకున్నారు.

అక్కడ అప్పుడప్పుడు సాహితీగోష్ఠులు జరపడం ఆయనకి సరదా.

రెండేళ్ళకిందట ఒక ఉగాది కార్యక్రమంలో నేనక్కడ ఒకకథ చదివేను. ఆ సభికి ఆయన అధ్యక్షత వహించారు.

అప్పట్నుంచీ సాహిత్యపరమైన ఏ విషయంలోనైనా సరే నేను కోరినా కోరకపోయినా సరే ఆయన నాకు అధ్యక్షత వహిస్తూవచ్చారు.

... ఇవన్నీ ఎందుకు?

[illegible] నాకిలాటి [illegible] ముంచే చెప్పేమగధా...

'మాట్లాడకుండా అలా కూచున్నావేమోయ్, మళ్లీ ఏకథయినా తిరిగివచ్చిందా ఏమిటి?'

'వేసుకున్నా తిరిగొచ్చినా ఒకటే లెద్దురూ ఏమిటి పెద్ద డిఫరెన్సు?' అందామనుకున్నాను. అనకలేకపోయాను.

'ఏం, ఫీల్డ్ మీ ఎంకరేజింగ్‌గా లేదా?' అవునని తల ఊపేను నేను.

'మొన్న పాతికపేజీల నీకథ ఏమిటి దాని పేరూ 'కోటి రూపాయలు' కదూ? ఎంత పంపేరేం దానికి?'

'పదిహేను' అన్నాను తలవంచుకుని.

'కనీసం కోటిపైసలయినా యిస్తే బాగుణ్ణు' అన్నారు నవ్వుతూ. నేను తెల్లబోతూ ఆయనవైపు చూశాను. కోటిపైస అంటే లక్షరూపాయలు!

'కోట్లూ లక్షలూ కాదుగాని వేలొచ్చే మార్గమొకటి చెబుతాను, చేస్తావూ?' నా గుండె దడదడలాడింది.

రెండొందల నెలజీతగాణ్ణి నేను.

అయిదుగురు పిల్లల తర్వాతయినా ఆపరేషనంటే అదోలా అనిపిస్తున్నవాణ్ణి నేను.

ఏదో పనిలో పనిగా పార్ట్‌టయిముగా నాలుగు అక్షరాలు బరికి నాలుగురాళ్లు చేసుకుందామని ప్రయత్నిస్తున్నాను.

అణా కాఫీ పావలా అయి కూచుంది.

పదిరూపాయల పారితోషకం పంపినందుకనటూ?

నాకీ రచనోద్యమం ఏమీ లాభసాటిగా లేదు.

అలాంటప్పుడు వేలుకొద్దు పంపుతానంటే ఎగిరి గంతెయ్యనా?

'రాసినతర్వాత మళ్లీ ఆలోచించవుగాని నీతెలుగు చాలా బాగుంటుందోయ్' అన్నారు జానకీపతిగారు—నేనేం మాట్లాడకముందే.

'ఇదిగో మొన్ననే వచ్చింది. ఈ ఉత్తరం సరిగ్గా చదువుకో' అంటూ ఒక కవరు ఉత్తరం నాముందుకి తోశారు.

ఆ సభలో మాట్లాడమనీ యీ సభలో బహుమానాలు పంచిపెట్టడానికి రమ్మనమనీ, ఏదో కొత్తపత్రిక ఆవిష్కరించమనీ ఏవేవో ఆహ్వానాలు అలా ఆయనకి వస్తూనే ఉంటాయి. వచ్చిన ప్రతిదీ నాకు చూపిస్తూ ఉంటారు. చూసి చూడకుండానే 'బాగుంది [illegible] అని పొగిడేస్తుంటాను [illegible] నాకు.

ఆ కాగితాన్ని అటూ యిటూ తిప్పి బాగుంది, బాగుంది—అన్నాను.

'ఏమిటి బాగుంది నీ మొహం? సిరిరా మోకాలొడ్డడం అంటె యిదే కాబోలు' కానియ్యి ఎవరిఖర్మకి ఎవరేం చేస్తారు, కాయితం యిలా యిచ్చెయ్యి' అన్నారు.

'సారీ, నేనేదో పరధ్యానంగా అన్నాను' అంటూ దాన్లోని మంచి చెడ్డలు అప్పుడు పరిశీలించాను.

తెలుగు సమితి, విజయవాడ నుంచి వచ్చింది ఆ ఉత్తరం. ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న ఒక సాహితీసంస్థ అది. ఏటా ఏవో కొన్ని తెలుగు పుస్తకాలు ప్రచురిస్తూ ఉంటారుట వాళ్లు. ఇది వరకే ఎప్పుడో అప్పుడు యీ మహానుభావుడే చెప్పినట్టు జ్ఞాపకం. ఆ ఏడు ఏదో పుస్తకాన్ని ఇంగ్లీషునుంచి అన్ని భాషలలోకీ అనువదించాలని కేంద్రసమితి నిశ్చయించి ఆ బాధ్యతని తెలుగు సమితికి అప్పజెప్పేరుట. తెలుగు సమితివారు ఆ భారం జానకీపతిమీద పెట్టేరు.

'మీ పేర ఇంగ్లీషుపుస్తకం పంపించాం. సమర్థుడైన ఎవడి చేతనయినా యీ పుస్తకం చక్కటి వ్యావహారిక తెలుగులోకి అనువదింపజేసే మహత్తర బాధ్యత మీది' అని రాశారు, సమితివాళ్లు.

'చూశావుటోయ్, నామీద వీళ్లకి ఎంత నమ్మకమో...ఇలాంటివి యింకా యింకా చేపట్టి భాషాసేవ చెయ్యడానికి పాండిత్యముందా? వయస్సు ఉందా నాకు?'

'అమ్మమ్మ, ఎంతమాట!' అనడం తప్పలేదు నాకు.

'ఇంత పెద్ద పుస్తకం ట్రాన్స్‌లేట్ చెయ్యగలవుటోయ్ నువ్వు?' అన్నారు ఆయన వెయ్యిపేజీలు పెద్దపుస్తకాన్నొకటి నా ముందుకి తోస్తూ.

'ది బయాగ్రఫీ ఆఫ్ స్వామీ క్రోధానంద' అని చదివేను.

'ఎవరండీ యీ క్రోధానంద, ఎక్కడా వినలేదే!' అని అడుగుదామనుకున్నాను గాని అభిజాత్యం అడ్డొచ్చింది. అన్ని భారత భాషలలోకీ అనువదించ దగిన తాహతుగల ఒక యింగ్లీషు పుస్తకాన్ని ఒక ప్రఖ్యాత రచయిత చదవలేదంటే ఎంత విస్మయం!

'ఈయనగురించి పాతికేళ్ల క్రితమే సమగ్రంగా విన్నాననుకో...మహానుభావుడు! ఎంత అలాంటివాడూ, ఎంత యిలాంటివాడూ! పది పదిహేను పుస్తకాలయినా చదివి ఉంటాను. అయితేనేం, ఒరిజినల్ చదివే అదృష్టం యిన్నాళ్లకిగాని కలగలేదు ... ఏమిటలా చూస్తున్నావ్? యిదంతా చదివానని నీకు నమ్మకంలేదు కదూ? ఏం చెయ్యనూ? నా అంచనా అంతే...నిన్నఉదయం పోస్టులో వచ్చిందా, యిది అలా పట్టుకు కూచున్నాను అంతే ఇక నిద్రలేదు, అన్నంలేదు.

ఇంకా ఏమేమో చెప్పుకు పోతున్నారు ఆయన. కొంతసేపు అయ్యాక నేను గుర్తించడంలేదని గమనించి.

'ఆ అట్టమీద బొమ్మ చూశావా' చాలా బాగుంది కదూ! ఏదో శిల్పుడు అత్యంత యత్నంతో కళ్లు మూసుకుని ప్రదర్శిస్తున్నట్టుంది. అదే తెలుగు పుస్తకానికీ వెయ్యమని నేను రాయదల్చుకున్నాను. నీ అభిప్రాయం ఏమిటి?'

నాలాంటివాళ్లకి నోటితో చెప్పే అభిప్రాయమంటూ ఏముంటుంది! గంగిరెద్దులా బుర్ర ఊపేను కాని మనస్సులో అను కున్నాను:

'ఈ పుస్తకం రాసినవారికీ చదివినవారికీ పదివేళ్లు జోడించవచ్చు ... చాలా భావ స్ఫోరకంగానే ఉంది ముఖచిత్రం'

'నిజంగా ప్రతిలైబ్రరీలోను ఉండవలసిన పుస్తకమోయ్ యిది'

అవును లైబ్రరీలో మాత్రమే ఉండవలసిన పుస్తకాలు చాలా తయారవుతున్నాయి మరి. హృదయాలతో చోటులేదు వాటికి. కొన్ని అచ్చూ పై ముఖచిత్రమూ చాలా బాగుంటాయి. ఎంతపెద్ద అరఅయినా వాటిగ్గేదు కంటె ఎక్కువ పట్టవు. వెయ్యి వేల పేజీల కన్న తక్కువ ఉండవు... నా ఆలోచన అక్కడ పుటుక్కున తెగిపోయింది. వెయ్యి వేల పేజీలు!

ఆనందంతో పిచ్చెత్తిపోయినట్టుఅయింది.

పేజీకి రూపాయిచ్చినా ... ఓహో ఎంత మొత్తం!

కాని నా అంచనాని ఎగరగొట్టేశారు జానకీపతిగారు!

ఈ అనువాదానికి పారితోషికంగా

అయిదువేలు యిస్తాడుట!!

ఇంకేం, యింకేం!

ఏ కురుపుల కాళ్ళనయినా ఏ అయోడిన్ నీళ్ళతో అయినా కడిగి యీ అయిదువేలూ యిచ్చి మా అమ్మాయిని ధారపోస్తాను. ఈ కరువురోజుల్లో ఒక గుదిబండని తర లించినా అదెంతకాదు...

'కాని...'

జానకీపతిగారు ఏం చెబుతారో అని నా గుండె ఆగిపోయింది.

'కేంద్ర సమితివారు ఒక్కొక్కభాషకి ఏడువేల అయిదువందల చొప్పున కేటా యించారుట. అందుకని నాపేర వచ్చింది అయిదువేలే అయినా ఏడువేల అయిదు వందలు అందుకున్నట్టు నేను తెలుగు సమితికి రసీదు యివ్వవలసి ఉంటుంది. ఇప్పుడు సమితి సెక్రటరీ ఎవరో ఎరుగుదువు కదూ, ఇనప వ్యాపారంచేసే చిదంబరరెడ్డి'

'అయితే చిదంబరరెడ్డి జేబులో పడ తాయా ఆ రెండువేల...'

'ఛ...ఎంతెంత బాషాసేవ చేస్తున్న వాళ్ళనీ ఎంత తక్కువగా ఊహిస్తారోయ్! నువ్వొ అంతేనా? ఒక మంచి పుస్తకం రాయించగానే సరి అనుకున్నావా? ఆ పుస్త కం ఏ సినీమాతారకో వెంకన్న పంతులుకో ఏ పలుకుబడిగల మంత్రికో అంకితం యివ్వొద్దా? ఆవిష్కరణా, సభా అంటూ ఉండవా? బెజవాడలాంటి ఊళ్ళో భారీ ఎత్తున యిలాంటి ఏర్పాట్లకి నిజానికి ఏడువేల అయిదువందలూ చాలవు. ఆ చిదం బరరెడ్డి సాహిత్య హృదయం ఉన్నవాడు కాబట్టి నిజంగా కష్టపడినకవికి...'

నిజమే, నిజమే అని అరిచేయి నాలో ప్రతి అణువూ.

చిదంబరరెడ్డిలు ఇంటింటా వెలియాలి. స్వామి క్రోధానందలు ఏటేటా పుట్టాలి.

నేను మా చంటివాణ్ణి ఎత్తుకున్నట్లు ఆ పుస్తకం అందుకున్నాను.

'అప్పుడే లేచిపోతావేమిటి కూచో కూచో పుస్తకాన్ని దించు' అన్నారు జానకీపతి గారు.

నేను కూచోలేదు ఆయన ఆనతిని మొదటిసారి తిరస్కరించాను.

ఒకచోట నిలబడలేక పోయానుకూడా...

'చూడా... ఇదొక పరమయోగి జీవిత చరిత్ర అంతా గూఢంగా మర్మంగా

# ముష్టివాడూ...

ఉంటుంది ... ముందు కూచోమంటే... తర్జుమా నువ్వనుకున్నంత సులువుకాదు. పైగా మూడునెలలో పూర్తిచేయాలి' బజారు చీకటిగానేకాక చల్లగా ఉండి కాగి తాలూ సిరాదొరకాలిగాని కాగితాలు నలుపు చెయ్యడం అదో బ్రహ్మవిద్యా? ఒకదానిమీద ఒకటి పెడితే కాగితాల మందం ముఖ్యం గాని కడుపులోని అందం ఎవడిక్కావాలి!

నిమిషాలమీద రాసి పారేస్తాను. సెక నుకి ఒక కథా, రోజుకి ఒక నవలా రాసిపారేసే కవులూ, కవియిత్రులూ ఎందరు లేరు! అదిగాక యీమూఢమి వెళ్లిపోతే మళ్లీ ముహూర్తాలు ఉండవు ఒరిజనల్‌గా రాయడానికే ఎంతోటైం పట్టదుకదా, ఆఫ్టరాల్, ఎంతపెద్ద బుక్కయితేమాత్రం ముష్టి అనువాదానికి మూడునెలలుటండీ;

'కూచోవోయ్' అని గద్దించారు ఆయన.

'ఇందులో మొదటి ఛాప్టరు రాసేసి రేపీపాటికి మీకు తీసుకొచ్చి చూపిస్తాగా...' అని అక్కణ్ణుంచి బయలుదేరి పోయాను

'అది కాదోయ్...అసలైన ముఖ్య విష యం మీద మాటాడనేలేదు, ఆగవయ్యా అగ్నిహోత్రులూ...

నేను ఆగదలుచుకోలేదు ఆగలేదుకూడా.

'సిరి రా మోకాలడ్డుతారా!' అని ముందు ఆయన అన్నాడా నేనన్నానా? పుస్తకం దొరక పుచ్చుకుని పరుగుచ్చుకున్నాను అక్క ణ్ణుంచి.

*　　　*　　　*

చెప్పకేం, క్రోధానంద జీవిత చరిత్ర మొదటిఛాప్టరు నాకేం బోధపడి చావలేదు. అంతా వేదాంతమనుకునేరు, పొరపాటు ఆ యింగ్లీషు నాకేం కొరుకుడు పడలేదు. డిక్షనరీ తెచ్చుకుని ఓ పేరాగ్రాపు అనువ దించి చూశాను, గంటన్నర పట్టింది. ఇంత టైం వేష్టు చెయ్యడం నాకు నచ్చ లేదు. లోకంలో అందరి గొప్పవాళ్ల చరిత్రా ఒకటే అనే సత్యం నాకెంతో ధైర్యాన్నిచ్చింది.అందరికీ అర్థమైచస్తే ఆయన్ని యోగి అని ఎందుకంటారు? అనే ఆలోచన నా ఉత్సాహాన్ని పెంపొం దించింది. అయినా ఒరిజనల్ రైటర్ని ఈపుస్తకం చూసిరాసేకర్మ నాకేం? అను కుంటే ఎంతో తశ్శాంతి కలిగింది. ఇంకో

పొలగంటకి ఆ యింగ్లీషు పుస్తకం మంచంకింద పడి ఉంది. నామటుకు నేను యివతలి వరండాలో కుర్చీమీద కూచుని కాగితాలు శక్తికొలదీ ఖరాబు చేస్తున్నాను.

స్వామీ క్రోధానంద ఒక ఉన్నత వంశంలో జన్మించారు.

ఇరవైఏళ్ళువచ్చినా ఆ అలు పలకలేక పోయేవాడు ఆయన.

ఏదో సందర్భంలో యిక భరించలేక తండ్రి ఆయన్ని చావగొట్టేడుట.

మొహంతిరిగి పడిపోయాడుట ఆయన.

ఆ పడిపోడం, పడిపోడం మూన్నెళ్ళ ఒళ్లెరగడట ఆయన.

ఒక ఆదివారం అమావాస్యా సూర్య గ్రహణం కలసిన పర్వదినాన కళ్ళు విప్పే డుట ఆయన.

మనమాటకాదు, మన చూపుకాదు.

ఆచూపుల్లో నిప్పులు కురుస్తున్నాయి:

చుట్టూచూస్తున్న స్త్రీల మెడల్లోంచి చేతుల్లోంచి చూస్తూండగా బంగారపు వస్తువులు నేలమీగ ముక్కముక్కలయి పడి పోయి మట్టిఅయి పోయాయిట!

ముట్టుకోనక్కర్లేదు చూస్తే చాలు బంగారాన్ని మట్టి చెయ్యగల జ్ఞాని ఆయన. ఆ తేడా తెలిసినవాడు యోగి కాక మరెవడు?

ప్రజలు అందుకనే ఆయన అటువైపు వస్తే యిటువైపు కాళ్లకు బుద్ధి చెబుతారట...

ఈవిధంగా రాస్తూ స్వామిక్రోధానంద పేరు సార్థకంచేసి మొదటి ప్రకరణం పూర్తిచేశాను.

'ఇంత యింట్రస్టింగ్‌గా రాసి పారే శాను గదా ఇదే ఇక షార్ట్ స్టోరీగా ఏ పత్రికొక్క పంపిస్తేనో!' అనుకున్నాను.

అంతలో లెంపలు వాయించుకున్నాను.

బంగారం మట్టి చెయ్యడం ఏమిటి స్వామీ! మట్టిని బంగారం చెయ్యగల మహాత్ములు మీరు! అని దండం పెట్టు కున్నాను, అయిదువేలు జ్ఞాపకం వచ్చి. పెద్ద గుంటముండ గనక మొదటిదఫా ఒక కొడుకుని పెడితే స్వామి పేరు పెట్టు కోవాలి. ఎటొచ్చీ కొంచెం మార్చుకోవాలి. ఒళ్ళు తెలియని నిద్రపట్టేసింది ఆరాత్రి నాకు.

*　　　*　　　*

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు బలవృద్ధికి
అమృత
స్త్రీల ఆరోగ్యానికి
బాలపాల
బిడ్డల టానిక్కు
రక్తశోధక
రక్తశుద్ధికి
చ్యవనప్రాశ
దగ్గుకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు 17.

30 రోజులలో
తమిళం నేర్చుకోనండి.

ఉత్తమమైన పుస్తకములనుంచి—రెండవ ముద్రణ వెలువడింది. (రవాజీ చేత ఎన్‌లార్జ్ చేసినది) ఇంగ్లీషుద్వారా సులభమైనది. ధర రు. 2-50, పోస్టుద్వారా రు. 3-50.
BALAJI PUBLICATIONS,
17, Oilmonger Street, Madras 14

3 నెలలు ఉచిత బహుమతి
కాశ్మీర్ & బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను సాపేక్షంగులవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్స్ చీర రు. 13-50; 2కి రు. 26
3కి రు. 37-50, 4కి రు. 47.

రెండు లేక అంతకుపైన చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.
Atlas Co., (APT-99)
P. O. Box 1329, Delhi-6.

ట్రాన్సిస్టర్‌ను నెలసరి రు. 10/—ల వాయిదాలమీద పొందండి

ప్రపంచప్రసిద్ధమైన సరికొత్త జపాన్ మాడెల్ ట్రాన్సిస్టర్ "వరల్డ్ వాయిస్". 3 బాండ్లు, ప్రపంచమంతా వినదగినది అద్భుతమైన వైడ్‌ఛాయిస్. ప్రతి గ్రామమునకు పేటికే పంపవచ్చును. వ్రాయండి:
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY
KALYANPURA
DELHI-6

# పిచ్చివాడిలా...

మొదటి ప్రకరణం తెల్లారేసరికి మా రెండోవాడిచేత జానకీపతిగారికి పంపించాను. సాయంకాలం అయిదున్నర అయితేగాని ఆయన్ని కలుసుకోడం పడలేదు.

'చాలా బాగా రాశావోయ్...'

ఎప్పుడూ ఆయన పూర్తిగా అభినందించడం ఉండదు, అలాంటిది!...

'లైను బై లైను అనువదించావు. అయితేనేం దీని తల్లి వేరే ఉందని ఎవరికైనా అనిపిస్తుందా! అంత చక్కగా తీర్చిదిద్దేవు కూతుర్ని. వెల్‌డన్‌మూర్తీ... ఫస్టు ఛాప్టరు రెండుసార్లు చదివేను నేను, ఎక్కడా ఇంగ్లీషులో ... ఒక్క పాయింటు, ఒక్కటంటే ఒక్కటి మిస్ కాలేదు సుమీ నువ్వు! తెనుగుభాష మూడు పువ్వులూ ఆరుకాయలుగా వర్ధిల్లాలంటే నీలాంటివాళ్లకే అప్పజెప్పాలి!'

ఏదో ఇదిగా ఉంటుందిగాని మళ్లీ ఆయనంటే మరీ అంత ఇదిలేదు నాకు. అలాంటిది ఆయన నోటమ్మట వచ్చిన ప్రతీముక్కా హరిశ్చంద్రుడి నోట్లోంచి వచ్చినట్టుంది నాకు.

'అది సరేకాని మూర్తీ...'

ఇన్నాళ్లూ నాశక్తి నేను తెలుసుకోలేక ఆయన ముందు దిక్కులేని శ్రోతగా పడి ఉన్నాను. ఈనాటికి ఉచితమైన ఉన్నతమైన స్థానం యిచ్చారు నాకు. ఇప్పుడు దింపాలంటే ఆయన తరమా, దిగాలంటే నాతరమా!

'...ఇంక నాకు అవీ యివీ చెప్పకండి' అని లేచి నిలుచున్నాను.

తెల్లబోయి ఆయన నావైపు చూశారు

'అంత గ్రంథం అంత కొద్ది కాలంలో రాయాలంటే మాటలా?' అన్నారు.

'మునపట్లా అస్తమానూ యిక మిమ్మల్ని కలుసుకోడం కుదరదు. కబురంపిస్తే రాలేదని అనుకోకండి. ఇదే చెప్పడం' ఆయన చెపుతున్నది వినిపించుకోకుండా.

'అది కాదోయ్...ఇంకా అసలు సంగతి మాటాడుకోనేలేదు'

'ఇంక అసలు సంగతి ఏమిటి? నా దృష్టంతా క్రోధానందమీదే ఉంది. దయచేసి నన్ను డిస్టర్బ్ చెయ్యవద్దు'

'ఈ ఒక్కముక్కా పెటిక్ వేసుకుందాం విను...డబ్బుసూటు...'

నాకు చిర్రెత్తుకొచ్చింది.

క్రోధానంద జీవిత చరిత్ర రాసే వాడికి ఆ మాత్రం కోపం ఉండగా మరి!

'డబ్బు మాట ఏమిటండీ? మీకయినా నాకయినా పని ముఖ్యంగాని డబ్బు ముఖ్యమా? ముందు నన్ను ఈ నవల్ని ఫినిష్ చెయ్యనివ్వండి. అందాకా నా ఏకాగ్రతకి భంగం కలిగించకండి గుడ్‌బై' అని గబగబా నడిచి వచ్చేశాను.

మునపట్లా చేతులు నలుపుకుంటూ గోళ్లు గిల్లుకుంటూ చూస్తుంటారనుకున్నాడు కాబోలు.

ఎన్ని పనులున్నాయి నాకు!

ఇంగ్లీషు పుస్తకంలోని రెండవ ఛాప్టర్‌లో హెడ్‌లైన్సు ఎవరిచేతనయినా చెప్పించుకోవాలి. తర్వాత నా సొంత బుర్ర ఉండనే ఉంది!

* * *

ఆ మర్నాడు రాత్రి ఇంట్లో అందర్నీ ఒక్కసారి హత్య చెయ్యాలనేటంత కోపం వచ్చింది నాకు.

ఆ ఇంగ్లీషు పుస్తకం ఎక్కడా కనబడలేదు!

ఇంట్లో ఎవరెలా చచ్చినా నా గది వేరు. అందులో ఏర్పాట్లు వేరు. అందులో ప్రవేశానికి ఎవరికీ పర్మిషన్ లేదు.

నా గదిలో ప్రవేశించి నేను జాగ్రత్తగా ఒక చోట పెట్టుకున్న పుస్తకాన్ని మాయం చెయ్యడానికి ఎవరికెన్ని గుండెలు!

ఓ పావు గంట వర్షం కురిసి వెలిశాక అప్పుడే ఆట నుంచి యింటికి తిరిగి వస్తున్న మా రెండో 'కులపావనుడు' అసలు సంగతి బయట పెట్టేడు.

ఫలానా పుస్తకాన్ని వెంటనే పంపించమని జానకీపతిగారు కబురు పంపించారుట. మావాడు ఆ వచ్చిన మనిషికి పుస్తకం అందించాడట.

'నేను వచ్చేదాకా ఆగక్కర్లేదా?' అని వాడికి రెండు అంటించాను హార్మనీ ఆగిపోయిన తర్వాత వాడు మెల్లిగా మరో వార్త చెవిని వేశాడు. అవసరమైన పనుందిట, అర్జంటుగా మాట్లాడాలిట—నన్ను వెంటనే రమ్మని ఆయన కబురు పంపించాడుట.

నాకు ఛిగ్గున ఒళ్ళు మండింది.

ఎప్పుడు పడితే అప్పుడు యింటికి పరిగెత్తి దర్శనం కోసం తహతహ లాడ్డానికి నేనేం ఆయన బానిసనా, బాలికనా?

జానకీపతి ఒక్కడే కాదు, రవణమూర్తి కూడా మనిషే.

అంతేకాదు.

ఆయన రిటైరై కూచున్నాడు గాని నీడికింకా పని ఉంది మరి!

ఆ మాటకొస్తే ఆయనపాటి సాహిత్య జ్ఞానం నాకు లేకపోలేదు!

ఆ రాత్రి నేను వాళ్ళింటికి వెళ్ళలేదు.

అయితేనేం, తెల్లవారే సరికి మళ్ళీ మనిషి ప్రత్యక్షం!

నా కోపమంతా వాడిమీద చూపించాను, వాడిమాటే వినిపించుకోలేదు. ఆ తర్వాత రోజు—రికార్డుల్లో ఏవో తప్పులున్నాయని ఎవరో ఫిర్యాదు చేశారని — చెప్పా పెట్టకుండా మా ఆఫీసు ఆడిట్ ప్రారంభమయింది. వారం పదిరోజుల పాటు మాకెవరికీ ఊపిరి సలపలేదు అసలు మా ఉద్యోగాలన్నీ ఊడిపోతాయేమో అన్నంత వరకూ వచ్చింది. ఏవో కొన్ని వార్నింగులతో ఆ ఘట్టాలు కదిలేసరికి డబుల్ టైఫాయిడ్ వచ్చి తగ్గినంత నీరసం కలిగింది మాకు.

ఇంత హడావిడిలోనూ అప్పుడప్పుడు నాకు స్వామీ క్రోధానంద జ్ఞాపకం రాక పోలేదు. అయ్యో విశ్వ విఖ్యాతి చెందిన ఆ బావాజీని నా చేతులతో నేను ఇరవై ఏళ్ళు పెంచి యిక ఎదుగుదల అంటూ లేకుండా పదిరోజులపాటు అలా ఉంచేశానే అని తల్లడిల్లి పోయింది సున్నితమైన నా మనస్సు.

లేదు. అంటారు గాని రచయితకి హృదయం లేనేలేదు.

బ్రహ్మదేవుడు పనిచేసి పాత్రలకు ఆయుస్సు పోస్తాడు. మంత్రసాని పని చేసి పురుళ్ళు పోస్తాడు పురోహితుడు పని చేసి నామకరణం చేస్తాడు. తల్లిలా పెంచుతాడు. జబ్బు చేస్తే తనే డాక్టరై మందు కూడా తినిపిస్తాడు. అవసరమైతే తనే ప్లీడరై అతని పక్షం వాదిస్తాడు. ఇంకో అన్ని ఇంకా ఎన్నైనా చేస్తాడు. అయితేనేం, అక్కడితో ఆ పాత్ర అనవసరం అని తోచిందో యిక అయిదు నిమిషాలు ఆలోచించడు: బెండకాయ చివర విరిచినంత సుళువుగా పాత్రల్ని చంపేస్తాడు—

రచయితని మించిన హంతకుడు ఈ లోకంలో ఉండడు. సరే, ఘోరమైన రచనలుచేసి పాఠకుల్ని చిత్రహింసకి గురి చేసే మారణకాండ వేరే విషయం.

ఏమయితేనేం మా బావాజీ అలాగే ఉండిపోయారు

ఆయనకథ లీలగా ఊహించాను నేను. సుమారుగా ప్రయత్నిస్తున్నాను.

మొదట్లోనే భళీ అనిపించు కున్నాను:

రాసెయ్యాలి రాసెయ్యాలి... ఏమిటి ? స్వామీజీ తెలుగుకథ.

చేసెయ్యాలి చేసెయ్యాలి... అదేమిటి ? పెద్దమ్మాయి పెళ్ళి.

ఆ రాత్రి ఎంత ఊహించినా అయిదు పేజీలు మించి కథ నడవలేదు.

మొదటి తొమ్మిదొందల పేజీలూ ఆయన లైఫ్ హిస్టరీ రాసేస్తే .ఆఖరి వందా ఆయన నీతివాక్యాలు గుప్పించవచ్చు. కాని మొదట్లోనే కథ అయిపోయినట్టు తోచి చాలా చిరాకు పడిపోయాను.

ఓసారి ఒరిజినల్ తిరగెయ్యాలనిపించింది.

అది యింట్లో లేకపోవడం చూసి ఆ రాత్రివేళ అందర్నీ లేపి కూచోబెట్టి తొమ్మిదిన్నర మొదలు పదకొండున్నర వరకు నాకు తెలిసిన "అన్నిరకాల డాన్సు ప్రోగ్రాములూ స్వయంగా యిచ్చేశాను. మర్నాడు ఆఫీసుకి వెళ్ళేలోగానే జానకీపతి గారిని కలుసుకుందామని నిశ్చయించుకున్నాను. వెళ్ళాలని లేదుగాని వెళ్ళాను మరి. అయితేనేం అంత సుళువుగా దొరుకుతారా మహానుభావులు ?

'ఇంట్లో లేరని చెప్పమన్నారు' అని లోపల్నుంచి కబురొచ్చింది.

'ఉన్నారని తెలుసు నన్నారు, కలుసుకుంటేగాని కదలనన్నారు' అని తిరిగి కబురు పంపించే ధైర్యం నాకులేదు.

విసుక్కుంటూ ఆఫీసుకి వెళ్ళిపోయాను

ఆ సాయంకాలం చిన్న చీటీ పంపించారు జానకీపతిగారు.

'మైడియర్ రవణమూర్తీ, పొద్దుట మాయింటికి వచ్చావుట, పంతులు చెప్పేడు. నేను లేకపోయాను. అయినా నేనేం చెయ్యమన్నావ్, భాషాసేవ చెయ్యాలంటే లేని ఓపిక తెచ్చుకుని తిరగవలసి వస్తోంది. ఊపిరి తీసుకోడానికి టైంలేక పోతోందనుకో...ఎప్పుడో అప్పుడు తెలుగు తల్లి ఒడిలో రాలిపోతాను నేను. అంతకన్న కావలసిందేముంది !

బైదిబై నువ్వు చాలా బిజీగా కనిపిస్తున్నావు. పుస్తకం రాయడమంటే మూణ్ణెల్లే పనిగాని అది అచ్చు వెయ్యడానికి చాలా టైం పడుతుంది గదా ! ఈ నెలాఖరు లోగానే అనువాదం అంది తీరాలని తెలుగు సమితివాళ్ళు పట్టుపట్టేరు. టెలిగ్రాముల మీద సాహిత్యం సరఫరా కావలసిన కాలమూ మహాకటా ? ఇంకో చిన్న విషయం, మళ్ళీ ఎవరితో నయినా అనేవు. నువ్వేదో నా చుట్టానివనీ నీకేదో నేను డబ్బుసాయం చేస్తున్నాననీ—అందుచేత నీకే యీ పని అప్ప చెప్పేననీ పుకార్లు బయల్దేరడమే కాదు, సమితికి కబురుకూడా వెళ్ళిందిట. ఈ ముసలికాలంలో యిలాంటి నిందలకి ఆస్కారం యివ్వడం ఎందుకు చెప్పు! ఇవన్నీ ఆలోచిస్తే యీ పనికి నువ్వెలాగా ఒప్పుకోవని నాకు తెలుసు. అందుచేత స్వామీ క్రోధానంద జీవితం అనువాదం చేసే బాధ్యత మన ఎలిమెంటరీ స్కూలు తెలుగుటీచరు శేషాచలం లేడూ, అతనికి అప్పచెప్పేను. అప్పుడే చాలావరకు పని అయిపోయింది కూడా. అదలా ఉంచు. 'సంపాతీ, జటాయువూ—వీరి పుట్టు పూర్వోత్తరాలు' అనే విషయమై భారీ ఎత్తున రీసెర్చి జరుగుతోంది. మొదట్లో ఆరు వాల్యూమ్సులో వేద్దామనుకున్నారు గాని తరచిన కొద్దీ సరుకు బళ్ళకొద్దీ దొరుకుతోందిట. పది వాల్యూమ్సు అవుతాయేమో అనుకుంటున్నారుట. అది పూర్తవడ మంటూ ఉంటె — నేను ప్రాయోపవేశం చేసి అయినా సరే దాన్ని తెలుగులో తీసుకువస్తాను. అప్పుడు నీకు ఎలాగా ఛాన్సు తప్పదు.

ఇవన్నీ నేను నీకు చెప్పె ఉందును. అసలు యింత ఉత్తరం ఎలా రాయగలిగానో నాకే అర్థం కావడంలేదు. టైం అన్నది నల్లపూస అయిపోయింది. ఇది పూర్తయే దాకా, ఏది స్వామీజీ తెలుగుచరిత్ర, నేను మళ్ళీ మనుష్యుల్లో పడను. ఈ నెలాఖరు

లేను. అది నాకెంత బాధగా ఉంటుందో మువ్వు ఊహించలేకపోవు. భాష క్షేమం దృష్ట్యా మనకి ఎడబాటు తప్పదు.

నాతో పూర్తిగా సహకరిస్తావని నమ్ముతూ, భవదీయుడు. జానకీపతి. అగ్ని పర్వతాలూ, భూకంపాలూ, కొండచరియలు మీద విరిగిపడడాలూ, జలప్రళయాలూ, రైలుప్రమాదాలూ, అన్నీ ఆ క్షణం నా బుర్రలో ఉన్నాయి. గదిలో ముసుగెట్టుకు పడుకున్నాను. శలవు చీటీ పంపించేశాను ఆఫీసుకి.

ఎంతో ఆకలివేసింది నాకు.

నోటిముందు కూడు చెడిపోయిందని పిచ్చెత్తిపోయింది నాకు.

నా ఆకలీ, నా పిచ్చీ 'నాన్నా, అమ్మ భోజనానికి రమ్మంటోంది' అని నా గదికి వచ్చిన నా ప్రతి సంతానపు గాడిదకీ, లెంపకాయల రూపంలో బహూకరించాను.

అందరికంటె ఎక్కువ దెబ్బలు తిన్నది మా పెద్దమ్మాయి. లేకపోతే, లేనివాడి కడుపున ఆడపిల్లాయి పుట్టకూడదనీ, పుట్టినా అంతత్వరగా ఎదిగి కూచో కూడదనీ ఆ మాత్రం ఇంగితం ఉండొద్దూటండీ!

* * *

ఆ నెలాఖరురోజుల్లో, ఒకనాడు ఆఫీసు నుంచి తిరిగివస్తూంటే శేషాచలం కలిశాడు దార్లో. పాతపురాణాల్లో కందపద్యాలు ఒక వందా, వందాఏభైలా సేకరించి ఓ పెద్ద బైండింగు బుక్కులో నీటుగా రాసుకుని దాచుకుంటాడు ఆయన. అవసరాన్నిబట్టి తలాతోకా అటూ యిటూ మార్చి ఎనిమిది కళ్ళ వాడికయినా తెలికుండా స్వంత పద్యాల్లా చెలామణి చేయించగల హస్తలాఘవం వారికి వెన్నతోపెట్టిన విద్య. పెళ్ళి అయినా పీనుగువెళ్ళినా సరిపోయే ద్వర్థికావ్యం ప్రచురించాడాయన ఆమధ్య. ఏదో ఎవార్డు కూడా యిచ్చారని విన్నాను.

దూరంనుంచి ఆయన్ని గుర్తుపట్టి ఎంతనీచంగా ఊహించవచ్చో అంతగా ఊహించినా— కొత్తగా అంత శతృత్వానికి కారణం పసిగట్టి నా మనసు విలవిల్లాడింది.

స్వామీ కోపానంద జీవితచరిత్ర—కొంత వరకు నేను తెలుగుచేసింది— అన్యాయంగా నానుంచి లాక్కున్నది ఈయన కాదా? నాకు రావలసినవి అయిదువేలు — అయిదు వేలు — అబ్బనాడు ఎరుగుదునా, అమ్మనాడు ఎరుగుదునా — చేజిక్కించుకున్నది నా జానకితో సగం జీతం కావొచ్చు; నాకు రెట్టింపు కుటుంబం ఉండొచ్చు. అయినా యీ దుర్మార్గాన్ని నేనెలా సహించేది!

తల వంచుకుని ఆయన ముందు గబగబా నడిచి వెళ్ళి పోబోయాను.

'ఏమండోయ్ రమణమూర్తిగారూ — ఎక్కడికా పరుగు? కాస్త ఆగండి.'

'ఓహో మీరా, ఎవరో అనుకున్నాను' అని ఇటు తిరక్క తప్పలేదు.


'మళ్ళీ యీ మధ్య ఏమైనా రాశారా?' అన్నారు నవ్వుతూ. నాకు ఒళ్ళు మండింది.

'ఆఁ ఈమధ్యే రెండు నవలలు పూర్తి చేశానండీ—పబ్లిషర్సు యింకా విత్తనాలు జల్లకుండానే పంటబేరం చేసి పట్టుకుపోయారు. మీ దయవల్ల ఎడ్వాన్సుగా కూడా వెయ్యినూట పదహార్లు అందుకున్నాను' అన్నాను కసిగా.

'అలాగా?' ఆ పెరుమాళ్ల దయవల్ల నాకూ యీ మధ్య బాగానే ముట్టింది లెండి.'

'వివరాలు తెలియలేదు గాని మీరేదో భాషాంతరీకరణం చేస్తున్నారని విన్నాను.'

'చేస్తున్నాను అనకండి; చేసేశాను. మొన్న సాయంకాలం పూర్తిచేసి పట్టుకెళ్ళి యిచ్చేశాను.'




'ఇలా అడుగుతున్నానని మరోలా అనుకోకండి గాని మీకు ఇంగ్లీషు భాషలో ఏమంత పెద్దపరిచయం లేదని వినికిడి?'

'ఆ పెద్దలు శాసించారని మేమూ హూణ భాషని నిషేధించాం గాని మేం నేర్చిన యీ ఛప్పన్న భాషల్లో అదొక లెక్కా?'

'భాష తెలియకుండా తర్జుమా ఎలా చేసేరండీ ఆశ్చర్యం!'

'భావం గ్రహించడానికి పుస్తకమే చదవాలా ఏమిటి రమణమూర్తిగారూ, మీరింకా పెరటిదారినే ఉన్నారుగాని! పాండిత్యం ఎప్పుడూ అమ్రశ్రుతంగానే వస్తుంది. చెవులకున్న శక్తి కళ్ళకెక్కడిది! ఈ హోమ భాషలు ఆ జానకీపతిగారు వినిపించేవారు; నేను రాసిపారేసేవాణ్ణి. అంతే. ఎన్నాళ్ళో [illegible] పెట్టటానికి [illegible]. ఆ [illegible]

మాళ్ళ తయారీల్లో అలా ఆయాదునోరెదెల లోనూ ఆగదీ, ఆ పక్కవసారా బాగయిపోతే అంతే చాలు !'

నాకు నోటమ్మాట రాలేదు. అయిదు వందలా ? అయిదువేలు కాదు ! నా సందేహం పైకి వెల్లడించాను.

'బాబూ ! కాగితం మీద అనేకం ఉంటాయి. అవన్నీ అలా జరుగుతాయా? అయిదువేలకి నాచేత సంతకం చేయించుకున్నారు. అయిదువందలు చేతిలో పెట్టేరు— అయిదువందలు యిచ్చి నా మరోక్షణం ఆలశ్యం చెయ్యకుండా నేను రసీదు యిచ్చి ఉండుము. మా యింట్లో పరిస్థితులు మీకు తెలియనివి కావు. వారు సాహిత్య ప్రియులు. ఎన్నో విషయాలమీద ఖర్చు పెట్టవలసి ఉంటుంది. చేతిది పెట్టుకోవడం ఎంత భాగ్యవంతులకయి నాకష్టం మరి. జీవితంలో ఎప్పుడూ ఎరగను 'అయిదువందలు ! ఒక్కసారి లెక్క పెట్టి యిచ్చారు ! ఎంత వితరణశీలి ఆయన !' ఇందులో నా పాత్ర ఏమిటో శేషాచలానికి తెలిసినట్లు లేదు. నాబుర్ర గిర్రున తిరుగుతోంది. ఇలాంటి ఎగ్రిమెంటు ఏదో ఒక దానికి రావడం కోసమేనా ఏదో ముఖ్య విషయం ఉందని జానకీపతిగారు అన్నిసార్లు నన్ను అడిగింది ! నాకు అయితే ఏ వెయ్యో యిచ్చి ఉండునా! ఏమో! శేషాచలం వెళ్లిపోతూ ఒకమాట అన్నాడు·

'బాబూ, వెనక ఎన్ని ఉండనివ్వండి అయిదువందలు ఆయన నాకిచ్చింది అబద్ధం కాదుకదా! పడిపోతున్న నాలాంటి ముష్టివెధవ యిల్లొకటి నిలబెట్టేరు. అంతకన్న ఏం కావాలి !'

ఆయన వెళ్లిపోయినా 'ముష్టివెధవ' అన్న పదం నన్ను వదల్లేదు·

శేషాచలం ఆర్థిక పరిస్థితికన్న వాది మెరుగు.

దేర్ ఫోర్ నేను అంతకన్న పెద్ద ముష్టి వెధవని.

నాకు చటుక్కున జానకీపతిగారూ, చిదంబరరెడ్డి గుర్తుకివచ్చారు. నా ముఖం పువ్వు విడినట్లు విడింది. నన్ను మించిన ముష్టిప్రభువులు యింకా లోకంనిండా నిండి ఉండడం నాకెంత గౌరవప్రదం! ●



# శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 23

Licensed by the District Collector Warangal. L. No.1 Dt. 8—10—67

(ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషన్ జిల్లా కలెక్టర్‌గారి కార్యాలయములో సీలు వేయబడినది)

## రూ. 1000 లు


### గెలుపొందండి !

మొదటి బహుమతి రు. 500 రైట్ ఆన్సర్

రెండవ బహుమతి రు. 300 ఒక తప్పు ఆన్సర్

3వ బహుమతి రు. 200 రెండు తప్పుల ఆన్సర్

నిఘంటువు : శబ్దార్థచంద్రిక



ముగింపు తేది 29—4—1969

### నెం. 23 ఆధారములు

**అడ్డము :** 1. పండరీ క్షేత్రమందు వెలకొని సతీ సక్కుబాయికి మోక్ష మొసగిన స్వామి. 3. ఇది సమృద్ధిగా లభించుటకై అడవులను పెంచుచున్నారు. 6. దీనిలో చిక్కుకొన్నవారికి ధైర్యము చాలా అవసరము. 7. విష్ణుమూర్తి దీని బాధపడలేక పాలసముద్రములో శేష పాన్పుమీద శయనిస్తున్నాడట. 8. శివుని భిక్షాపాత్ర. 11. మాట్లాడలేనివాడు. 12. పరమేశ్వరుని వాహనము. 16. ఆట భూమి. 18. కవచము తొడిగిన గుర్రము. 20. సమాజంలో ఈమెకు పురుషునితో పాటు సమాన హక్కు లభించుట సమంజసమే 22. సమాజంలో ఈ విభేదాన్ని పాటించడం జాతి సమైక్యతకు భంగకర మంటారు. 23. పెను భూత మనగా నిది యౌనట.

**నిలువు :** 1. దక్షిణాపథమందలి ఒకానొక శ్రేష్ఠ పర్వతము పై గల ప్రఖ్యాత శివక్షేత్రము. 2. ఇది చేసి పాండవులు విరాట రాజునొద్ద కొలువుండిరట. 4. దూర్వాస మహాముని కిది ముక్కు మీదనే యుండెడిది 5. దేశాన్ని పాలించేనాయిని పూర్వము యిలా అనేవారు. 9 విష్ణుమూర్తి వాహనము ఈ జాతిదే. 10. ఈతని చికిత్సవల్ల పెక్కు మందికి ప్రాణదానం జరుగుట సత్యము. 13. ఆరంభము. 14. చంద్రునిలోని మచ్చను దీనితో పోలుస్తారు కవులు. 15 ద్వాదశ రాశులలో నొకటి. 17. విష్ణుమూర్తి యెక్క ప్రియురాలు. 19. పూర్వ పుణ్యము లేకుండా యిది లభ్యము కాదని కొందరి నమ్మకము. 21. చిన్న వాకిలి.

## కూపను ఒక్కంటికి ఒక్క రూపాయి మాత్రమే

**ముఖ్య నిబంధనలు:—** 1. కూపనులు తుడుపులు, కొట్టివేతలు లేకుండా పదరము గళ్ళరూపములో గీసి సిరాతో వ్రాసి పంపవచ్చును. కాని లిస్టురూపములో వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు. 2. ప్రవేశ రుసుము ప్రతికూపనుకు ఒక్కరూపాయి చొప్పున నగదు లేక మనియార్డర్ క్రాస్‌చేయని పోస్టల్ ఆర్డర్ ద్వారా పంపాలి. M. O. రసీదు జతవేయబడని మరియు ముగింపు తేదీలోపుగా మాకు చేరని కూపనులు పోటీలో చేర్చబడవు. కూపనులు, మనియార్డర్లు ఈ దిగువ ఎడ్రసుక మాత్రమే పంపాలి. 3. కొన్ని ముఖ్యమైన ఆధారముల క్లిష్టరుగా నిఘంటువునండి యూహింపదగిన పదము తీయబడినవి. పోటీదారులు వాటినుండి సులభముగా జవాబులు నెన్నుకొనవచ్చును. అటెన్నుకొనబడిన ప్రతి మాటయు కీ సొల్యూషనులోని మాటకు సరిపోనిచో అది తప్పుగా ఎంచబడును. 4. విజేతల లిస్టు, అచ్చుకూపనులు వలయువారు 30 పైసల పోస్టేజి పంపి తెప్పించుకొనవచ్చును. మరియు ఇండియా తప్ప యితర దేశములోనివారు ఈ పోటీలో పాల్గొనరాదు. తక్కిన నిబంధనలు యథాతథములు.

Address :—The Manager, **Sri Vani Sahitya Puzzles,** Warangal-2. (A P.)

### శ్రీ వాణీ సాహిత్య పజిల్ నెం. *21* కి సొల్యూషన్

**అడ్డము:—** 1. శ్రీసత్యనారాయణుడు 6. లటుడు 7. గోముఖవ్యాఘ్రము 9. సారు 10. వితతి 11. ఇందుడు 13. లోకమాత 15. అహి 16. పాత్రత 17 ముగ్ధ 18. తాలూకా 21. శంకితుడు 22. కొప్పు.

**నిలువు:—** 2. నగుటు 3. నాతి 4. యశము 5. మయము 7. గోరుపంక 8. ఖర్చు 10. వికీర్ణము 12. దుర్మంత్రము 13. లోహితాశ్వుడు 14. మాటకాడ 19. ముప్పు 20. గేలి.